కవిత:

ఛాయాగ్రహం

(గత సంచిక తరువాయి)

శ్రీ సోమసుందర్

6

ప్రియతమా! నీకూ - నాకు మధ్య
అగ్నిపర్వతాల పగిలిస్తున్న దెవ్వరు?
నైకీ నన్న నన్నగా, కనుమన్నట్లా
కనిపిస్తూన్న, వినవస్తూన్న, గాలితెలు ఏకో,
పీల్చినకొద్దీ భారంగా, భయంకరంగా -
దుస్సహంగా; బ్రతికున్న జేహాల్ని శాల్చిన
కమయకంపు మాదిరిగా,
గుండెల్ని పిండి, చేదినట్లుగా -
జేనాం భారమై, దుర్భరమవడంజేసినికి?
శాశ్వతమైనబలే శక్తిలేక
నీరసత్వం గజగజ వణికిస్తూన్నట్లుగా -
నీరసత్వం గుండెల్లో బొబ్బరిస్తూన్నట్లుగా -
అంతటా ఒక్కమాటుగా క్రమ్ముతూన్న జేమిటి?
ప్రేమనీ! నీకూ - నాకూ మధ్య
ఒత్తైన కత్తులబోను కట్టేస్తున్న దెవ్వరు?

కేవలం నిన్ను ప్రేమించడానికి
నీ ప్రేమల సుమపుల్లోక సుమపురాలీ పుంజాల
వందులోనానికి మాత్రమే -
జననమొంజే వనుకొన్నానే,
ఇజేమిటీ నిమయుంధూళ్ళతమవుతూన్నది?
నా మంజుల తర మార్దవలోకం!
ప్రియతమా! - గాజుపలకపై చిత్రించుకున్న
నీ చిత్రాన్ని, కాదు నా జీవన మంత్రాన్ని
ఎల్లప్పుడూ చూసుకుంటూ ముసిసిపోయే
నీ.లలితలలిత సుమగాత్ర ప్రతిరూపాన్ని -
లతాంతార్ధ్రి ప్రతబింబాన్ని, కాదు చంద్రబింబాన్ని,
కంటికి కనిపించని ఉద్వేగమేదో
కటికి నేలపై దిగద్రోస్తుంది,
ఎక్కడి దీ ఘోరం?
ఎక్కడి దీ కతకాలపు ప్రేతం??
గాజుపలక పగిలి, నాగుండెల పగిలించే
ఆఖరి శబ్దం, సన్నగా నవ్వడిగా మ్రోసినా
నా గుండెల్లో - కొండలు డైనమైట్ల కెరబిలినట్లు
పిండి పిండిగా, నుసిగా, చూర్ణ విచూర్ణంగా,
పాషాణాల మాద్చుతున్న రీతిగా,
విషాదాల తుపాకిమందు తుఫాను రేచినట్లుగా -
పెళ్లిలు పెళ్లిలవ పగిలే కొండరాళ్లు
బండలుగా క్రిందికి దొర్లుతూన్నట్లుగా -
గుళ్లిలు గుళ్లిలుమని నా హృదయంలో
మహోధ్వనులు మ్రోగుతూన్న
కెందుకు ప్రాణప్రియా!
కారణ మెవ్వరు?
ప్రియతమా, ప్రియతమా!
నీవు నివసించే - హసించే,
గానంబలె భాసించే, కాంతిబలె సుమించే
కమ్మర ద్వీపాన్ని, పగడపు దివ్వెను -
పరిమళభరిత నందనాన్ని -
ఒక్కసారిగా కబళించాలని చూసే మృత్యువు
కన విని యెరుగనంత నాశాబలాన్ని,
అసురుల కర్మాగారాన్ని,
విషవాయువుల భాండాగారాన్ని; -

నీకూ నాకూ మధ్య
చిగురుకీ పూవుకీ మధ్య
సుమానికీ సురభినికీ మధ్య
పక్షికీ పాటకీ మధ్య
పాటకీ శ్రుతికీ మధ్య
నీకూ నాకూ మధ్య
అసత్తం చేయడమెందుకు ప్రాణేశ్వరీ!
స్వాయత్తం కావాలనే దుర్యోధనలేల జగదీశ్వరీ!!
అస్మదమల హృత్సీమల కెలికి వచ్చు
అక్రందనారావం దశదిశలా
ప్రాయించుట మెందుకు? ప్రతిధ్వనించడమెందుకు?
ఎందుకు ప్రియతమా; ఎందు కీ మిత్తి?
కళగ్రాహిగా తన లోప కంఠమెత్తి -
అమంగళ స్వరాల వినిపిస్తూన్న దెందుకు?
అపశ్రుతుల మేళవించుకొన్న దెందుకు??

7

ప్రత్న తనే సురతి, సర్వాన్నీ మరచి
కతాగతానుభూతుల పరామర్శ నశించి
ఈ మరపునే దివ్యతరంగా, ఆనందతరంగా,
భావించే - మదిరామత్తుని,
ఉన్మత్తుని అవ్యక్త ప్రలాపం వలె,
హాస్యాస్పదంగా, అపమానకరంగా -
భీతావహంగా, జుగుప్సావహంగా -

"నేను కట్టిన తాజమహల్
నేనే పడగొడతా నెవర్రా
అడ్డగించేది నన్ను?
నేను చిత్రించిన -
అజంతా గుహాలయ
కుడ్యాలందలి రంగురంగుల
రంగారు చెంగావుల
సుందర నారీ చిత్రాలను
భయంకరంగా మీసాలు
పెడతా నెవర్రా -
ఎవడేళ్ శాదనేది?"

అంటూ ప్రసంగించే, పతనం వినిగించే -
దెక్కడ దీ ఛాయాగ్రహం?
తుక్కులాడి మృత్యుస్వరూపం?
ఎవ్వరాపగలరు - ఈ మృత్యుక్రౌర్యముల?
ఎవ్వరాపగలరు - ఈ మృత్యుకార్యముల?
ఎవ్వరాపంగలరు - ఈ భీకరోత్పత్తి?
ఎవ్వరాపంగలరు - ఈ నిమజ్జ్వలగతి?
అనునిత్య మీ మహామ్మారి
అసంఖ్యాక తమ స్వరూపాల
నంతటా సృష్టిస్తోంది, నిర్దయగా -
పుత్పత్తిపాగిస్తోంది, మారణాయుధాలుగా -
పారిశ్రామికంగా - అగ్రరంగాన్ని
అధిరోహిస్తోంది, విశాదపద్మరంగా!
ఎక్కడపుట్టిందో, ఎక్కడపుట్టిందో
తెలియదీమిత్తి!
కంపుకొట్టే ముఖమెత్తి -
విషవాయువుల ప్రసరింపజేస్తోంది.
సుందరోత్కలలోకపు సుమచిత్రముఖంపై
కప్పుతూన్నది నల్లని దుప్పటి!
ఛాయాగ్రహం కరుగుతూన్నది,
ప్రాకిలిస్తూన్నది; అనవనం
అదృశ్యంగా వ్యాపిస్తూన్నది.
జీవన చైతన్యోత్సవ సంగీతానికి
గ్రహణంపడుతూన్నది;
మానవం శాపిస్తూన్నది!
శాని; నాకు తెలుసు, నాకు తెలుసు:
ఈ ఘోరాన్ని, ఈ క్రౌర్యాన్ని,
ఈ దౌష్ట్యాన్ని, ఈ విశారాన్ని -
నిర్జనారణ్యంలో దాచగల్గినప్పుడు -
మిత్తికి నిద్రవంటి మత్తును
కలిగించ కలిగినప్పుడు, కల్గించినప్పుడు -
ఈ భూతం, ఈ శాప, మ్మీ వ్రణం,
అనిశం భక్షించే రాజయక్ష్మ వంటి
ఈ ఛాయా గ్రహం -
నిర్మించిన దురాశా శిఖరాలన్నీ
కోటాకోటపు గోపురాలన్నీ
తప్పక తప్పగా కూలిపోతాయి!
తప్పక తప్పుల మప్పుల నశిస్తాయి!!

8

అప్పుడుమాత్రం నాకూ నా ప్రేమోత్సవ మయూరికీ-
నాకూ నా ప్రాణేశ్వరి కీ మధ్యలో,
అందాల ఖండాలని సుమిస్తుంది!
అప్పుడు మాత్రం మనందరికీ
ఆహ్లాద కల్హారమూల కళకీమ
వలంకరిస్తుంది! విలంఘిస్తుంది
జీవితం కోటిసూర్య ప్రభాకలితమై!
విజయోత్సవ దుందుభి సహస్రాల
భేరి కాహళ మహోజ్జ్వ నిస్వనాల
నెల్లెడలా వినిపిస్తుంది!
పురవీధి నెమరైన 'పాగడదండలు'
కుంకుమకలై నేలకూలుతాయి!
మహోత్సవానంద లహరిగా -
నవవసంత లేజోస్ఫోత వల్లరిగా -
లోకం కళ్యాణోత్సవ నాట్యం చేస్తుంది.
మధుమాస మహేంద్రజాలంలో
నీరేజ విహార మత్త మధుపమ్ముల
సాగర ఘోషోద్ధానము రేగుతుంది!
మహీతల మెల్లెడలా మ్రోగుతుంది!

మ్రోగు లొక్కసారిగా పల్లవిస్తాయి,
వీడు లొక్కసారిగా కుసుమిస్తాయి,
నిరాశ లొక్కసారిగా అస్తమిస్తాయి,
నర హృదయా లొక్కసారి -
విశ కళాల నెస్తుతాయి!

ఎక్కడో ఒక్క కోకిల గొంతు విప్పేవరకే -
ఈ జీవనానంద నందన వనమంతా -
గానతరంగమై, ఉట్టూత లూగిపోతుంది!
సహజసుందర సున్నిగ్ధ సరళరేఖగా,
విహాయస వీధీనికుంజ పుంజాలలో
హాయిగా విహరించే పావురా పక్షాల
అంచులలో - జాగృత జీవన డోల
లూగిపోతాయి; హాసస్మరందళికరాలు
మైమరచి గాలిలో తేలిపోతాయి!
కపోత సమూహాలు హోయలు మీరగా
ఎగసళ్ళాడు లూడుతాయి;
పిసాలించి ముడుస్తాయి!
ఆనందతైన క్రమగాని, అనవసరార్భాటంగాని,
ఏదో చేస్తున్నాననే గొప్పతైన పుణలాటంగాని,
లేకుండా, బెంగలు జ్ఞాపకం రాకుండా -
నిస్తుల రామణీయకతతో -
పల్లటీలతో సోలుతూ -
ఉట్టుగా పోతాయి!
ఈ లోకం కతకోటి కంఠాలతో -
సుంతోమ వార్నిధి తరంగ ధ్వానాలతో -
మెరసి, మెరసి, హస్తాన్ని తిరిసి -
నుతించు రీతిగా, ప్రస్తుతించు విధంగా -
అంతాల నానందాల నవలీలగా
మారగొంటాయి; బ్రతుకు మువ్విరిగొంటాయి!
ఆకాశ ఆకాశవీధుల నలుదిశలా
పారవశ్యంతో పరవశ్లు త్రొక్కినటుల -
జగతీక్షోభలపై అద్భుతం వర్షించినటుల,
ప్రమోదాల కెరలి కెరలి -
కరుళ్ళుగా సుళ్ళు తిరిగి నట్లుగా,
కపోతపక్షాంచలముల వితతీదృశ్యం -
భాసించును; సంభాషించును!!

ఎగిరి ఎగిరి, ఎదల పల్లవింపజేసి -
హాటాత్తుగా ఆశీనమవుతాయి;
నా మధుర స్వప్నాల దేవాలయ శిఖరంపై!
నా కోర్కెల గోపురాన సుదర్శ కలశంపై
మూక జీవనకేళా దివ్యకనికలందలి
ఆకామహేంద్ర నీలద్యుతులానుకొనిన
గోళ్ళంగాగ్రాలపైన!
జగదనంత పరివ్యాప్త సవ్యాపణకిరణపటుల
నదాశయ ధ్వనితమణి ప్రవాళమాలికరీతిగ,
మహామానవోత్సవ సంఘల్ల హాసశాంతిభాతి,
సర్వత్రావ్యాపించును - కపోతాలు సహస్రాలు!
తదీయమో మహోత్తుంగ గానంతో పికరుతాలు
మహోన్నాత్తి నాట్యోత్సవ తరంగమై మయూరాలు
రాజహంసలనంతాలు, శారికమల కోకిలా
మారుతాలు గురుతరాలు!...
నాలో, లోకులలో ఘూర్ణిల్లే ప్రేమసరిత
పుటకుద్భాసితమగు మహోర్ధ్వ మగు!
నా కన్నులపై లవదమృత తుషార నేదనమ్మ
కలుగునపుడు, భాగ్యత్ పటలము పొడమునపుడు,
మనమంతా ఒకే ఒక్క దివ్యజ్యోతి
వెలిగిస్తాం, కలపిస్తాం;
చేవతాం, దారుల చూపెడతాం!
జీవనోత్సవాహ్లాదం జరుపుకుంటాం,
మృత్యువు భీకరమ స్వరూపాల
కాళ్ళకింగా భూస్థాపితం చేస్తాం!
మేదినిని మేదురహోసంగా మారుస్తాం!
కూడుస్తాం; కేదారాన్ని మేమేమ
రసవత్మాదారంగా తీరుస్తాం!
దిద్దుతాం; హద్దులు చెరిపేస్తాం!!

సమాప్తము.

కెమినీవారి

విజయకోట వీరుడు

విజయకోట నేలుతూన్న విక్రమ సింహాధిపతికి చెంచుటి భార్యవల్ల సంతానం ఒక కొడుకూ, కూతురు. కుమారుణ్ణి మరణిస్తుంది. రాజు రెండవ వివాహం చేసుకుంటాడు. చిన్నపటాలాని అన్న దుర్జయుడు. అతను సేనాధిపతిగా ఉంటాడు. రాజు తనకు కుడిభుజమైన దివాన్ రామయ్య సహాయంతో రాజ్యం పాలిస్తూ, తన పిల్లల్ని కంటికెప్పుగా కాపాడుకుంటూ ఉంటాడు. దుర్జయునికి పేరాశ హెచ్చుతుంది. రాజ్యం అపహరించి, తానే రాజ్యధికారం చేపట్టాలని తలచి, కనిపిల్లవైన యువరాజును హతమార్చాలని కుట్ర పన్నుతాడు. మొదట మహారాజును చంపేసి, పిల్లలున్న అంతఃపురానికి నిప్పంటిస్తాడు. కాని రామయ్య పిల్లలిద్దర్నీ నిప్పునుండి కాపాడి తప్పించుకొని తనభార్య శివకామిని, తనపిల్లలు సుందర్, గౌరీలతో ఓడలేవు కి రమ్మనిచెప్పి, తాను అక్కడ కాచుకుంటాడు. కాని తన భార్యాపిల్లల వచ్చేలోగా శత్రువులపెంటతిరుగడం చేక, రాజుబిడ్డలతో తాను తప్పించుకు పోతాడు. ఇంతలో శివకామి పిల్లలతోవచ్చి భర్తని పెనుకుకూ శత్రువుల్ని చూస్తుంది. పిల్లలతో తాను కూడ తప్పించుకుందామని పిల్లల్ని పడవలో కూర్చోబెట్టి, తప్పించుకోవేలోగా శత్రువులు చుట్టుముడతారు. పడవ తాడు వేజారి పోతుంది. పసిపిల్లలు అమ్మా, అమ్మా అని ఏడుస్తూ, ఆ ప్రవాహంలో కొట్టుకుపోతారు. శివకామిని, దుర్జయుడు నట్టనడిసముద్రాన చెరసాలలో బంధించి, రామయ్యకోసం, రాజుబిడ్డలకోసం భటుల్ని పెతకమని పంపి, నిరాఘాటంగా తన చెల్లెల్ని సింహాసనంమీద కూర్చోబెట్టి తానే రాజ్యపరిపాలన చేస్తూ ఉంటాడు. రామయ్య రాజపుత్రుణ్ణి, పుత్రికను తీసుకొని అరణ్యంలో నివసిస్తూ, పెంచి పెద్దజాళ్ళని చేస్తాడు. నీటిలో కొట్టుకుపోయిన గౌరీ సుందరుల్ని ఒక ఓడ అధికారి కాపాడి పెద్ద వాళ్ళని చేస్తాడు.

ఒకనాడు గాలివానలో నీటిలో మునిగిపోడానికి సిద్ధంగాఉన్న పెద్ద పీడని సుందర్ కాపాడి, 16 నేల వరహాలు బహుమతిపొంది, తన చెల్లెలికి పెండ్లిచేస్తానని చెప్పి, విజయకోట రాజ్యంలో దిగుతాడు. పెళ్ళికి అన్ని ఏర్పాట్లూ చేస్తాడు. కాని, గౌరి దుర్మార్గుడైన దుర్జయుని చేతిలో చిక్కుకొని మరణిస్తుంది. సుందర్ దుర్జయుని మీద కత్తి దూస్తాడు. దుర్జయుడు సుందర్ బారినుండి తప్పించుకొని, సుందర్‌కి నడిసముద్రాన ద్వీపాంతరవాస శిక్ష విధిస్తాడు. సుందర్ని చెఱసాలకి తీసుకెళుతూ ఉంటే పిచ్చికేకలు పెడుతూన్న శివకామి సుందర్‌నుచూస్తుంది. సుందర్ శివకామిని చూసి పిచ్చిదని జాలి పడతాడు. శివకామి సుందర్‌ను కలుసుకుంటుంది. సుందర్ తనపూర్వ చరిత్రంతా తెలుసుకుంటాడు. శివకామి తన తల్లి అని తెలుసుకొని భోరున ఏడుస్తాడు. శివకామి సుందరుతో 'నీ తండ్రి, రాజకుమారుడు, రాజకుమారితో ఎక్కడున్నారో' అనీ వాళ్ళ సంగతికూడ చెప్పి, మీ తండ్రి వద్దకు పో అని చెప్పి చనిపోతుంది. విజయకోట దివాన్ రామయ్య తన తండ్రి అని తెలుసుకున్న సుందర్ అక్కణ్ణుంచి తప్పించుకు పారిపోయి రత్నాలదీవికి చేరుకుంటాడు. అక్కడ రాజకుమార్తె మందాకిని సుందర్‌ను ప్రేమిస్తుంది. సుందర్ ఆమెకి విషయం అంతా చెప్పి, ఊరికి పోవాలని అంటాడు. కొంత ధనమిచ్చి, వెలలోగా రావలసిందని, రాకపోతే నేనేం చేస్తానో నాకే తెలీదని చెప్పి, మందాకిని సుందర్‌ను పంపిస్తుంది. వస్తూ దారిలో సుందర్ ఒక అమ్మాయిని దుష్టుల చేతిలోనుండి కాపాడుతాడు. ఆఖరికి ఆ అమ్మాయి విజయకోట రాజపుత్రిక పద్మ అని తెలుసుకుంటాడు. ఆమెకోసం వెంటాడుతూన్న శత్రువుల బారినుండి ఆమెని రక్షిస్తాడు.

పద్మ సుందర్ని ప్రేమిస్తుంది. దుర్జయుడు, రామయ్యా, రాజుగారి బిడ్డలూ బ్రతికే ఉన్నారని తెలుసుకుని, కాలుగుడ్డాలలా భటుల్ని

(మిగతా 7వ పేజీలో)

చిత్రకథ:

ఇక తాగను - ఈ ఒక్కసారే!

'అరుణమిల్ల'

సుఖాలాలంగావున్నరోడ్డు సన్నగయింది!

లారుదుబండివాళ్ళు ఆకుగురూ గణపతి గుడిముందు డబ్బులు పంచుకొని యిళ్ళకు పోతున్నారు. పోతూ పోతూ కబుర్లు చెప్పుకుంటూ నడుస్తూండగానే సుఖాలంగా వున్న రోడ్డు సన్నగయింది. అక్కడ ఆగారు అంతా.

"మనకంటూ తిరపతయ్యన్నా! నీకూతుర్నాంతకాలం యింకా అట్టాగా యింటో వుంచుకుంటావేం? అన్నాడు రత్తిగాడు చుట్టకాలుస్తూ కాలిమీది ఈగను తోలుకుంటూ.

తిరుపతి శూన్యగగనంలోకి ఓసారి చూశాడు. తిరుపతి ఆ మాటకాదేమ్రీ

"మంగకి; అందులోనూ మారు మనువు. ఎవరు చేసుకుంటార్రా..." అన్నాడు అట్టాగే చూస్తూ, అతని నేత్రాలు ఆలోచిస్తున్నాయి.

"అందానికి తక్కువదా? అచ్చు గురవమ్మత్త పోలికేగా! దానికి తగినోడు దాని కేవుంటాడు!" అన్నాడు చలికి తుండు కప్పుకుంటూ అయ్యన్న, తిరుపతి మొఖంలోకి చూస్తూ తెలివిగా.

"మరదేందో మీ చేతులమీదుగానే కానియ్యండి—" అన్నాడు నేలనుచూస్తూ తిరుపతి.

"కట్నం మేమూ త్రం యిత్తా?" అన్నాడు పెంటడు నిక్కచ్చిగా.

"ఏంవుండిరా! నా కున్నదంతా అమ్మాయిదేగా. నేనూ దాంతిల్లీ పోయాక మిగిలినదంతా అమ్మాయిదే నయ్యా. ఉన్నదంతా యిచ్చేత్తా. కాని..." పైడ్ కాలువలోకి చూస్తూ ఆగిపోయాడు తిరుపతి.

"ఊఁ..." ఊకొట్టాడు రత్తిగాడు.

"ఆ బాచ్చోరు కాస్తో కూస్తో చదువుకున్నాడవ్వాలి. అమ్మాయమ్మంగిది. అందులోనూ మారు మనువు కాసంపాదనంతాయిమ్మవుమన్నాయిస్తాగాని, పిల్లాంటిమీద బేయి చేసుకునే వోడికి మాత్రం చస్తే నా కూతుర్ని ఇవ్వను. అదు కొట్టి కొట్టి చచ్చేవరకూ చావచితకొట్టుతూనే వున్నాడు. ఆడితో అది సుకం అనుబవించలేదు."

తిరుపతి మరి మాట్లాడలేక పోయాడు. కూతురు అతని కనుపాపల్లో కదలింది. పద్మినిమిత్తేళ్ళ వయసులో ముండమోసి యింటి కొచ్చి రెండేళ్ళయింది. పిల్లా పాపాలేదు...

"మన కాంచారయ్య కివ్వరాదూ..." అన్నాడు అయ్యన్న తిరుపతి కిళ్ళల్లోకి చూస్తూ.

"అవును" అంటూ మిగిలిన ముగ్గురూ కూడా అదేమాట అని కాంచారయ్యను సమర్థించారు. చాలాసేపు మాట్లాడారు.

తిరుపతి ఒకసారి అందరి మొఖాల్లోకి చూశాడు. తిరుపతి మీసాలు నవ్వినాయి.

"మీ అత్తనడిగి చెబుతాలే..." అన్నాడు అయ్యన్నను చూస్తూ.

మరికొంతసేపు మాట్లాడుకొని ఎవరి దారినవారు వెళ్ళిపోయారు. అక్కడనుంచీ అందరున్నూ.

సరాసరి ఇంటికి వెళ్ళి గురవమ్మను అడగాలనుకొన్న తిరుపతి అనుకొనకుండానే ఎళాయికి చకచకా నడిచాడు దూరంగా చీకట్లోవున్న కాపుసారా దుకాణానికి.....

* * *

తిరుపతినీడ పొడవైన లైటుస్థంభం క్రిందనుంచీ లేచి ముందుకు నడచింది. ఆ వీధికి అతి ఆఖరిలైటుస్థంభం.

తిరుపతినీడ బురదపైనుంచీ నడుస్తోంది. బురదపై నడవబే తన నీడతో మస్తీ.ట్టబోయాడు తిరుపతి. కాని, నీడకూడా మస్తీకి సిద్ధమయేప్పటికి మనిద్దరికీ విరోధం వద్దనుకొంటూ నుండుమని కదిలాడు.

వాన. తిరుపతి బట్టలు, తల, శరీరాన్నీ తడిపి యింకా కురుస్తూనే వుంది. ఆ నిమయుంతెలీదు తిరపతికి. తూలి పడిపోయిన తిరుపతి తమాయించుకొని ముందు పరుగెత్తాడు. ఫర్లాంగరోళావుండి క్యాబరేం.

ఇంటిముందుకు వచ్చి తలుపు తట్టాడు తిరుపతి. తలుపులు తెరచుకున్నాయి స్వర్గద్వారాల్లా. ఒకఆడపడిపోతోన్న తిరుపతికి తన చేతులతో ఊతమిచ్చింది. వానజల్లుతో పాటు తిరుపతి లోనికి వెళ్ళాడు.

"నీల్తోడు" అన్నాడుగుడ్డలిచ్చేస్తూ.

పొయ్యాల నిప్పువైనున్న పొంతకుండను గుమ్మంవద్దనే లోనపెట్టింది ఆడది. తిరుపతిగారు వెనక్కు తిరగబోయి తనవెనుకే దిసమొలతోవున్న తిరుపతిని చూచి, గతుక్కుమన్న దామె. సిగ్గుపడింది.

పైట-యింటిమీదుపైనున్న గోచి గుడ్డకొరకు పైటకు పోబోయిందామె. కాని, వానజల్లు వెంగాన్ని కొడుతూన్న కారణం ఒకటి, ఎవర్నీ చూస్తారేమోననే సిగ్గుఒకటి ఆమెచేత వెంటనే తలుపులను లోన గెడవేయించాయి. ఆమె వెంటనే లోని గదిలోనికి వెళ్ళిపోయింది-సిగ్గుతోనే.

"ఈపితోవు!" అరిచాడు తిరుపతి.

ఆమె రాలేదు. మళ్ళీ అరిచాడు తిరుపతి. ఆమె ఒక తుండును తీసుకు వచ్చి అతనివైకి విసరింది. తాను స్నానం చేయటం పూర్తయింది కాబోలు, ననుకున్నాడు తిరుపతి. తుండుతో తుడుచుకొనబోయి, మొలకు చుట్టేసుకున్నాడు.

అప్పుడు ఆమె వచ్చి తన పమిట చెంగుతో తిరుపతి తలను రుద్దింది.

తిరుపతి ఆ వెంటనే ఒక మూల నూర్లోనుంచీ నిండు సారాసీసా తీసి అరగాయ తాగేశాడు. భద్రంగా సీసాను మళ్ళీ అక్కడే పెట్టేశాడు.

ఆమె ఈలోగా ఒక కంచంలో అన్నం పెట్టింది. ఎండుచేపలపులుసు, గోంగూర పచ్చడి, పచ్చిపులుసూ, మంచినీళ్ళూ పీటవద్ద కంచంప్రక్కన పెట్టింది. ఇంకా అన్నం వున్నకుండను కూడా అక్కడే పెట్టింది.

వెంటనే వెళ్ళింది రెండవగదిలోకి. పెద్ద మంచంపైన దిండులోకి మొఖం దూర్చి బోర్లా పడింది.

తిరుపతి పీటపైన గొంతుక్కూర్చున్నాడు. ఎండుచేపల పులుసువాసన అతని మెదడును కదిలించింది.

"ఓర్నీయ్యవ్వ! కోపమొచ్చిందట్టగుంటే, యియ్యాల్లేనేబే, యిక తాగనూ! రా! నా ఎదుటికొచ్చి కూకో. నీకో మంచి కబురుచెబుతా. రా యెహే...!"

ఆమె రాలేదు. తిరుపతి నములబోయిన ముద్దలను మింగేస్తున్నాడు.

"చూడూ! అమ్మాయినీ, అల్లింతా కలిసీ-కాంచారిగాడి కిచ్చేయమంటుండారు - యిద్దావా? అడికిమాత్రం యేంతక్కువే! అమ్మాయి సుకపడద్దా...ఆడికీ ఎనకా ముందూ ఎవరూలేరు...కాస్తీమధ్యనే బ్రాకెట్టాడతుండాడనుకో; అడేవుండిలే! అమ్మాయిని చూశాడంటే ఆటను కూడా మరిచిపోతాడు. అమ్మా యెకుంటివై మొగుడితో కాపురం సేత్తావుంటే..."

డీలక్స్ ఫిలిమ్స్ వారి "లాడ్‌వంతి" హిందీచిత్రంలో నర్గీస్.

శారదా ప్రొడక్షన్స్ వారి "జయభేరి" తెలుగుచిత్రంలో వాణిశ్రీ, రాజేశ్వరరావు.

తిరుపతి కళ్ళు జలదరించింది. తీయటీయటి అనుభూతులు అతని శరీరమంతా ప్రాకినాయి.

పైపులుసును మరిశాస్త పోసుకున్నాడు. చలిగాలి అతని గుండెల్లోకి దూసుకుపోయింది.

"ఓర్నీయవ్వ! యిక తాగట్లేదే! ఇయ్యాల్టికట్లా! అమ్మాయికి మంచి సంబంధం దొరికిందని తాగాల్లేదూ.....!"

తిరుపతి కంచంలో చేయికడిగేశాడు. కంచంలోని మిగిలిన అన్నం గోంగూరలు నీటిలో తేలియాడాయి. తిరుపతి కట్టుకున్న పంచె చెంగుకు చేతిని తుడుచుకున్నాడు.

"నీయవ్వ! కోపమొస్తే రొట్టా గంట! ఆ...?ఉండు నీపనిచెప్తా..."

అంటూ తిరుపతి అటు ఇటూ జేసి కొరకో వెతికాడు. ఎందుకోగాని, తలుపులు ఒకసారితెరచాడు. జల్లున వానజల్లులోనికి. గుబుక్కున తలుపులుమూసి తూలాడు తిరుపతి.

దీపం దగ్గర కొచ్చాడు. చూర్లోని పుగాకు పట్టా తీసుకుని బోయాడు. కాని; సారాసీసా చేతికందింది! తలూపాడు తిరుపతి!

♦ ♦ ♦

"నీయవ్వా ..... ఈ రాత్రి నీపని..."

అనుకొంటూ మనసులో మురిసిపోయాడు తిరుపతి.

ఖాళీ సీసాను మూర్లో పెట్టబోయి పుగాకు పట్టా నందుకున్నాడు తిరుపతి. చుట్ట చుట్టుకుంటూ ఆలోచిస్తున్నాడు తిరుపతి. చుట్ట కాలుస్తూ ఆలోచిస్తున్నాడు తిరుపతి.....

"అనబ్బనియ్యాల రెండో ఆట సినిమా కెళ్తానన్నావుగా...ఈ సుబవాగ్రంటానికే యెల్లలేదు గావున్నూ! చూడూ...అమ్మాయీ అడూ కాపరం సేసుకుంటూ వుంటే... ఇక మనింటో మనిద్దరబే మిగుల్తాం...మనిద్దరవేం... ఓర్నీయవ్వ! నీపని సెబుతా నాగు..." అన్నాడు తిరుపతి నోటిలో ఎగరేసుకొంటూ. నిప్పుచుట్టను నేలకేసికొట్టాడు రుద్ది, లేచబోయాడు తిరుపతి. లేస్తూ లేస్తూ వెలుగుతూన్న దీపం బుడ్డిని చూచి నవ్వుకున్నాడు తిరుపతి.

నవ్వుతూనే దాన్ని ఆర్పివేశాడు. చీకట్లో మీసాలను దువ్వుకొని, తడుముకొంటూ రెండవగదిలోనికి వెళ్ళి తలుపులు వేశాడు తిరుపతి. పట్టుగుడ్డను పీకి దూరంగా విసిరేశాడు వెనక్కు. పెద్దమంచంపై పడున్న ఆమెపైన పడ్డాడు తిరుపతి.

ఆమె ఉలిక్కిపడింది. లేచబోయింది. లేవనీయలేదు తిరుపతి. అరవబోయింది. నోటిని నొక్కేశాడు. వెనుకులాడిందామె.

"ఓర్నియ్యవ్వ! యింకా కోపంపోలా! అమ్మాయికి మళ్ళీ చోదు దొరికాడని తాగాల్లేదే. ఇక తాగనుగా! నీ మీదొట్టు..."

వెనుకులాడుతూన్న ఆమె, తన శక్తంతా కూడగట్టుకొని ఒక్కసారిగా తిరుపతిని తోసివేసింది. తిరుపతి ఒక ప్రక్కకు ఒరిగాడు. అతనికిప్పుడు కోపం వచ్చింది. లేచబోయాడు....

ఈ లోగానే ఆమె లేచనవలేదింది తలుపుల తలకొట్టుకుంది. తలుపు గెడను తీసింది. పాయిదద్దకు వెళ్ళింది. అగ్గిపుల్లగీసి, దీపంబుడ్డిని వెలిగించింది. అక్కడే వున్న కత్తిపీటను అందుకొంది.

పొంగి పొరలివచ్చే ఆవేశంతోనూ కోపంతోనూ ఆమె మీదికి ఉరకబోయాడు తిరుపతి. వెలుగులో కత్తి పీట పట్టుకొని ఆడిశక్తిలా నుంచున్న ఆమెను చూశాడు.

ఒళ్ళు జలదరించింది. నిర్వీర్యుడయాడు. నిశ్చేష్టుడయాడు. నుంచొని ఆగిపోయింది. కారణం—

ఆమె అతని కూతురు.....

ఆదాయపుపన్ను ఎగగొట్టి పరారీ అయిన నటుడు

సుప్రసిద్ధ సింహళ సినిమానటుడు ఎడ్డీ జయమన్నే నాల్గులక్షల రూపాయలదాకా, ఆదాయపుపన్ను చెల్లించనందున, మద్రాసునుండి సింహళం వెళ్లనీయరాదని ప్రభుత్వం ఆంక్ష పెట్టింది. అయినా అతడు పోలీసుల అధికారుల కళ్ళల్లో కారంకొట్టి పరారీ అయి సింహళం చేరాడు.

సోవియట్ విజ్ఞానశాస్త్ర విశేషాలు

రెండు తలల కుక్క మరికొన్ని వివరాలు

ప్రఖ్యాత సోవియట్ శరీరశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ వ్లాదిమిర్ దెమిఖోవ్; ఇద్దరు సార్వజనీయశస్త్రవైద్యుల సమక్షంలో, ఒక కుక్కపిల్ల తలను కోసి ఒక పెద్ద కుక్కకు అతికేడు. అవయవాలను అతికే ఒక నిమార్గపద్ధతినీ, అందుకు అవసరమైన గొప్ప శాస్త్రవైద్య నైపుణ్యాన్నీ డాక్టర్ దెమిఖోవ్ యీ విదేశవైద్యులముందు ప్రదర్శించాడు. కుక్కపిల్ల తలను దాని అరపాదాలతోనూ, ప్రధాన రక్తనాళాలతోనూ దాని శరీరంనుండి వేరు చేసేడు. దాని ప్రధాన రక్తనాళాలను పెద్ద కుక్క రక్తనాళాలతో కలిపి కట్టివేశాడు.

ఆపరేషన్ ఫలించింది. కొత్తతల అతకబడిన కుక్క ఆరోగ్యంగావుంది. రెండు తలలూ పని చేస్తున్నాయి. ఆహారం పుచ్చుకుంటున్నాయి.

డాక్టర్ దెమిఖోవ్ యిటువంటి ప్రయోగాలు చేయడంలో ప్రసిద్ధి కెక్కాడు. ఒక కుక్కనుండి ఊపిరితిత్తులు, గుండెతీసి యింకొక కుక్కకు అతికే క్లిష్టమైన ఆపరేషన్లు కూడా చేశాడాయన.

ఒక వారంలో జంతువు క్షేమంగా గుండె, ఊపిరితిత్తులు, అతకబడిన ఒక కుక్కను ఆయన తన విశేష అతిథులకు చూపించాడు. ఇప్పుడీ కుక్క రెండు గుండెలతో, ఒక అదనపు ఊపిరితిత్తితో జీవిస్తూంది.

మనిషిలో చెడిపోయిన అవయవాలను తీసివేసి వాటి స్థానంలో కొత్త వాటిని అతకడం యీ పరిశోధనల అంతిమ లక్ష్యం. అయితే యింకా అనేక అవరోధాలను కాటకడవలసి వుంది కాని వాటిని అధిగమించి, మానవ జీవితాన్ని పొడిగించడం సుసాధ్యమన్నది నిస్సందేహం" అని డాక్టర్ దెమిఖోవ్ టాస్ విలేకరితో చెప్పేరు.

వాతావరణ పరిశోధనకు రాకెట్ల వినియోగం

ద్రవ ఇంధనంతో నడిచే రెట్టింజన్లుగల ఒకే అంచీ రాకెట్లూ లేదా ఘన ఇంధనంతో నడిచే అనేక అంచీల రాకెట్లూ 62 మైళ్ళకుమైగా ఎత్తున వాతావరణ పరిశోధనలకై యిప్పుడు వుపయోగిస్తున్నారు. ఈవిషయమై "సోవియట్ స్కాయా ఏమియాత్సీయా" అనే పత్రికలో ఒక వ్యాసం వెలువడింది. అందులో యింకా యిలావుంది:

ఘన ఇంధనంపై పనిచేసే వాతావరణ పరిశోధన రాకెట్లు 13.4-15.5 మైళ్ళ ఎత్తున వెలాన్సమీరి నుండికానీ, 6.2 మైళ్ళ ఎత్తున విమానాల మీదినుండికాని వదిలిపెట్టబడతాయి. వెలాన్సమీరి నుండి వదిలిన రాకెట్లు 50 నుండి 63 మైళ్ళ ఎత్తుకు వెళతాయి. విమానాల మీదినుండి వదిలినవైతే 37.3 మైళ్లు ఎత్తుకు వెళ్తాయి.

రాకెట్లతో విద్యుత్మండలం గురించి పరిశోధనలు జరిపి సోవియట్ శాస్త్రజ్ఞులు అనేక విషయాలను నిర్ధారణగా తెలుసుకున్నారు; ముఖ్యంగా, 12.4-15.5 మైళ్ళ ఎత్తుకూ 81-81-3 మైళ్ళ ఎత్తుకూ మధ్య ఉష్ణోగ్రతలు ముఖ్యంగా వేసవిలో ఎక్కువవుతాయని తెలుసుకున్నారు.

కాస్మిక్